జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 22 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10




# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

**- పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ఏప్రిల్ 21**(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను



## ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే

# భూభారతి లక్ష్యం..

**-రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నాం..**

**- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**దేవరకొండ, ఏప్రిల్ 21**(ప్రజా జ్యోతి )భూ సమస్యల సత్వర పరిష్కారానికి 'భూభారతి' పరిష్కారం చూపుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన 'తెలంగాణ భూభారతి చట్టం2025'లి పై లిరైతుల అవగాహన సదస్సులో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. .పది సంవత్సరాల భూ దాహంతో, ధన దాహంతో ఈ రాష్ట్రాన్ని పురిటిలోనే దోచుకునే అరాచక పాలన

అనంతరం రాష్ట్ర ప్రజల దీవెనలతో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది అన్నారు. సాగు యోగ్యమైన భూములను రైతులకు డి ఫారెస్ట్ పట్టాల రూపంలో అందించారు అని అన్నారు.అదే విధంగా అనేక గ్రామాలలో పేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను కూడా ఆన్లైన్ నమోదు చేయక

# భూ భారతి చట్టంతో భూ సమస్యలన్నీ పరిష్కారం

**-భూభారతి చట్టం పేదల చుట్టం**

**- వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్**

**- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**బొమ్మలరామారం ఏప్రిల్ 21** (ప్రజాజ్యోతి) భూభారతి చట్టంతో రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పై రైతులతో జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి భూభారతి చట్టం పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారం కోసమే ప్రభుత్వం

# న్యాయవాదుల సహకారం మరువలేనిది

**-సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్**


**హుజూర్ నగర్ ఏప్రిల్ 21** (ప్రజా జ్యోతి) న్యాయమూర్తిగా తాను తన విధులను నిర్వర్తించిన మూడు సంవత్సరాల కాలంలో హుజూర్ నగర్ న్యాయవాదులు తనకు అందించిన సహకారం మరువలేనిదని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ అన్నారు. బదిలీపై వెళ్తున్న ఆయనకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం వీడ్కోలు సభ



# ప్రజావాణి కార్యక్రమానికి 93 దరఖాస్తులు

**- ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



# కొండెక్కి కూసున్న బంగారం ధరలు

- లక్ష కు చేరిన బంగారం ధర

- తగ్గేదే లే...అంటున్న బంగారం ధర..

- నా మాట నేనే వినను...ఎవరి మాట వినడు సీతయ్య లా.. బంగారం ధరలు



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక అభియాన్ వారోత్సవాలు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ శైలజ**



**భువనగిరి,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)** ఐసిడిఎస్,ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో భువనగిరి,పట్టణం లోనిస్థానిక మున్సిపల్,కార్యాలయంలో పోషణ పక్షం,అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య,అతిథిగా విచ్చేసిన సిడిపిఓ,శైలజ మాట్లాడుతూ తల్లులు,మరియు పిల్లలు అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న,ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఫలాలు ఆకుకూరలను ఎక్కువగా వాడాలని సూచించారు.అదేవిధంగా గర్భవతులకు సామూహిక సీమంతాలు చేయడం తో పాటు,పిల్లలకు గ్రాడ్యుయేషన్ లేని నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే ఏసీడిపిఓ, మాట్లాడుతూ ఎక్కువ న్యూట్రిషన్ కలిగిన పదార్థాలను తినాలని, తరచూ ఆకుకూరలు వాడాలని తల్లుల,మరియు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని,100 రోజుల న్యూట్రిషన్ కార్యక్రమాన్ని తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ రామలింగం,డాక్టర్ నిరోషా,పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ రజాక్ సూపర్వైజర్లు నర్మదా పద్మ,ఊర్మిళ ఉమా అంగన్వాడీ టీచర్ వసంత తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# నూతన పరిశ్రమల నిర్మాణం వద్దు

**- బీజేపీ నేత పత్తిపాటి విజయ్**

**కాలుష్యంతో అనేక ఇబ్బందులు**

**ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే నిర్మాణమా**




**చింతలపాలెం ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** : మండలం కేంద్రంలోని ప్రైవేట్ సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలో పబ్లిక్ హియరింగ్ నిర్వహించకుండా నిర్మాణంలో ఉన్న మెప్కో అల్యూమినియం ప్లాంట్ ను తక్షణం నిలిపివేయాలని బీజేపీ చింతలపాలెం మండల అధ్యక్షులు పత్తిపాటి విజయ్ డిమాండ్ చేశారు. గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందజేశారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే సిమెంట్ పరిశ్రమ వల్ల కాలుష్యం పెరిగిందని, మరో పరిశ్రమ ద్వారా పరిసరాలు మరింత దుష్ప్రభావానికి లోనవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల వల్ల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని యాజమాన్యం చెబుతున్నా, ఇప్పటి వరకు స్థానికులకు కలిగిన ప్రయోజనం ఏమాత్రం లేదని విమర్శించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి నిబంధనలను ఉల్లంఘిస్తూ, ప్రజల అభిప్రాయం పొందకుండానే పరిశ్రమ నిర్మాణాన్ని ప్రారంభించడం చట్ట విరుద్ధమని పత్తిపాటి విజయ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే కాలుష్యానికి సంబంధించి అనారోగ్య సమస్యలు ఎదురవుతున్న తరుణంలో, ప్రజల జీవన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్లాంట్‌ను నిలిపివేయాల్సిన అవసరం ఉందన్నారు.

## గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామములో యాదవ పెద్దల ఆధ్వర్య ములో సోమవారం నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరలో మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు,తిప్పన విజయసింహ రెడ్డి లు పాల్గొన్నారు.అనంతరం గ్రామస్తులు , యాదవ సంఘ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గంగమ్మ తల్లి ఊరి ప్రజలను చల్లగా చూడాలని కోరారు. ఆనవాయితీగా నిర్వహించే పండుగలు ప్రజల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమములో చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, జొన్నలగడ్డ రంగా రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, చిమట మల్లయ్య, కంపసాటి మధుసూదన్, రవి, గిరి తదితరులు ఉన్నారు.

# ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలను సూచిస్తున్న కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్**




**కోదాడ టౌన్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఉన్న ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించి ఆయన మాట్లాడారు.ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ ఆటోలను నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామనీ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. కోదాడ ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ .. ఆటోలు, మినీ టాటా ఏసీ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. హైవేలో వెళ్లేటప్పుడు యూటర్న్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆటోలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచా రంఅందించాలన్నారు..ప్రజలకు ఇబ్బంది కలిగించే అకతాయిలపై చర్యలు తప్పవ ని హెచ్చరించారు. డ్రైవర్లంతా డ్రైవింగ్ లైసెన్స్-ఆర్‌సీ ఉంచుకోవాలని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ట్రాఫిక్ ఏఎస్ఐ ఖయ్యూం, కానిస్టేబుల్ లు భద్రాచలం, మోహన్ రావు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ

**మునుగోడు ఏప్రిల్21 ప్రజా జ్యోతి న్యూస్** మునుగోడు మండల కేంద్రంలో పలివేల గ్రామానికి చెందిన బీసీ యువజన సంఘ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణ కోరారు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చాలని వారు డిమాండ్



చేశారు గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నఉద్యమకారులను పట్టించుకోలేదు గౌరవించే లేదు ఎన్నో అవమానాలు పడ్డారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 250 గజాల ఇంటి స్థలం ఇస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదు వెంటనే ఉద్యమకారులకు ప్రభుత్వం చెప్పిన విధంగా అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు అదేవిధంగా ఉద్యమకారుల కుటుంబాలకు కేసుల పాలై ఎంతో ఇబ్బందుల గురయ్యారు వాళ్లకు తెలంగాణ ఉద్యమకారుల కుగౌరవేతనంగా ప్రతి నెల 20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే రాజు వ్ యువ వికాస్ లోన్ లో ఫస్ట్ ప్రియార్టీ తెలంగాణ ఉద్యమకారుల ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు

# కార్పొరేషన్ లో మైనారిటీలకు అవకాశం కల్పించాలి

**- తెలంగాణ మైనారిటీ ఇంచార్జ్ షకీల్ కు వినతి పత్రం అందజేసిన**

**- రఫీయొద్దీన్ గౌరీ టీపీసీసీ మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి**



**భువనగిరి,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మైనారిటీ ల సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. సమీక్షా సమావేశం లో,ముఖ్య అతిథిగా పాల్గొన్న,తెలంగాణ మైనారిటీ విభాగం ఇంచార్జ్ షకీల్ నవాజ్ ను కలిసి వినతి పత్రం అందజేసిన టీపీసీసీ మైనారిటీ విభాగం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ గౌరీ ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ,తెలంగాణ మైనారిటీ ల సాదక బాదకాలను చెప్పు కోవడానికి,ఇప్పటివరకు మైనారిటీ విభాగం నుండి రాష్ట్ర అధ్యక్షుడిని నియమించలేదని,ఇంచార్జ్ కు వివరించి వెంటనే నియమించాలని ఇంచార్జ్ ను కోరారు.అదే విధంగారాష్ట్ర,మరియు జిల్లా స్థాయిలో మైనారిటీ లకు కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో ప్రత్యేకంగా మైనారిటీ ల కొరకు సమావేశం ఏర్పాటు చేయాలనీ కోరారు.విద్యార్థి దశ నుండి ఇప్పటివరకు తను కాంగ్రెస్ పార్టీ కొరకు ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసానని.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి మైనారిటీ లతో కలిసి చాలా కష్ట పడ్డానని ఇప్పటివరకు నాకు సమచిత స్థానం కల్పించలేదని ఇటువంటి పదవి ఇవ్వలేదని వివరించారు.నేను పార్టీ కి చేసిన సేవలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ పదవి ఇవ్వాలని కోరారు.సానుకూలంగా స్పందించిన మైనారిటీ ఇంచార్జ్ షకీల్ నవాజ్ మాట్లాడుతు పార్టీ కోసం కష్టపడిన వారికి ఖచ్చితంగా మంచి స్థానం కల్పిస్తారని హామీ ఇచ్చారు.

# ఏడాదిన్నర అయిందయ్యా... పరిహారం చెల్లించరూ...!

**- తహసిల్దార్ కు బిఎల్ఓ ల వినతి**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21, ( ప్రజాజ్యోతి ):-** గత పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసినం... కుటుంబ సర్వే నిర్వహించినం... ఏడాదిన్నర దాటింది మా పరిహారం ఇప్పించండి అయ్యా అంటూ... సోమవారం పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో (బిఎల్ఓ)బూత్ లెవెల్ ఆఫీసర్లయిన అంగన్వాడి టీచర్లు తహసీల్దార్ కె.హరిబాబుకు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు జరిగి నెలలు గడిచినా, అధికారులకు అనేకమార్లు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవి ధంగా కుటుంబ సర్వే నిర్వహిస్తే ఒకొక్కరికి పది వేల రూపాయల చొప్పున ఇస్తా మని అధికారులు చెప్పారని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి తమకు రావాల్సిన పరిహారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బొందు పార్వతి, ప్రధాన కార్యదర్శి ఐ. సైదమ్మ, నాయకులు శ్రీదేవి, అహ్మదీబెగం, పి.వరలక్ష్మి, ఏం. అరుణ, మంగమ్మ, స్వరాజ్యం లు పాల్గొన్నారు.



# దేవాలయం అభివృద్ధి నిర్మాణానికి భారీ విరాళాలు

**- ఒక్కరోజే 4 లక్షల 72వేల 348 రూపాయలు విరాళాలు..**

**నాంపల్లి,ఏప్రిల్,21(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని సోమవారం పలువురు సందర్శించారు. అలాగే దేవాలయ అభివృద్ధి పనులకు భారీ విరాళాలు ప్రకటించారు. నాంపల్లి పట్టణానికి చెందిన కర్నాటి శ్రీనివాస్, నాగరాజు కలిసి రూ.1లక్ష 16వేలు, వీరమల్ల నాగరాజు రూ. 60వేలు,కోట వెంకటయ్య, వీరమల్ల లవయ్య, నరసింహ, యాదయ్య లు రూ. 51వేల చొప్పున ,గుర్రం మల్లికార్జున్, రాజస్థాన్ టీ స్టాల్ ఠాగూర్ చెరో రూ. 30వేల చొప్పున, డాక్టర్ పోచంరెడ్డి రవీందర్ రెడ్డి , సప్పిడి జగాల్ రెడ్డి రూ.11వేల 116ల చొప్పున సంగం లక్ష్మణ్ రూ.10వేల 116 భారీ విరాళాలు దేవాలయ కమిటీ అందజేశారు. ఒక్కరోజే రూ.4 లక్షల 72వేల 348 విరాళంగా వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్, కమిటీ సభ్యులు విరాళం దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే



అత్యంత సుందరంగా దేవాలయం నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. దాతలు స్థానికులు సహకరించాలని కోరారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

**- పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

# న్యాయవాదుల సహకారం మరువలేనిది

**-సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్**



**హుజూర్ నగర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** న్యాయమూర్తిగా తాను తన విధులను నిర్వర్తించిన మూడు సంవత్సరాల కాలంలో హుజూర్ నగర్ న్యాయవాదులు తనకు అందించిన సహకారం మరువలేనిదని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ అన్నారు. బదిలీపై వెళ్తున్న ఆయనకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం వీడ్కోలు సభ నిర్వహించి న్యాయమూర్తి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 2022వ సంవత్సరంలో పదవీ బాధ్యతలు స్వీకరించినప్పుడు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1 0 6 7 కేసులు పెండింగ్ లో ఉన్నాయని అట్టి కేసులను 300 కు తీసుకువచ్చానన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసుల భారం అధికంగా ఉండటంతో అక్కడినుండి 500 కేసులు ఈ కోర్టుకి బదిలీ చేయబడ్డాయని ప్రస్తుతం ఆ కేసులతో కలుపుకొని ఈ కోర్టులో 800 కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. 2014లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం కాగా తాను పదవీ బాధ్యతలు స్వీకరించేటప్పటికి కొన్ని కేసులు న్యాయమూర్తి ముందుకు రానే రాలేదని వాటి వాయిదాలు సెక్షన్ లోనే వేసే వారిని ఆ విధానానికి స్వస్తి చెప్పి తాను అన్ని కేసులను న్యాయమూర్తి ముందుకు వచ్చే విధంగా చర్యలు తీసుకున్నానన్నారు. 10 సంవత్సరాలకు పైగా దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ కేసుల సంఖ్యను సున్నా కు తీసుకొచ్చానని అందుకుగాను హైకోర్టు న్యాయమూర్తులు తనకు ప్రశంసా సర్టిఫికెట్ ఇచ్చారని ఆ ప్రశంస సర్టిఫికెట్ పొందడానికి పూర్తి సహకారం అందించింది ఇక్కడి న్యాయవాదులేనన్నారు. కేసులో ఉన్న సాక్షాధారాలను బట్టి తీర్పులు వెలువరించవలసి ఉంటుందని దానిలో భాగంగా కొన్ని కేసులలో శిక్షలు కూడా విధించానని అది తన ఉద్యోగ ధర్మంగా చేసింది తప్ప వ్యక్తిగతం కాదన్నారు. భూ సేకరణలో తమ ఆస్తులను పోగొట్టుకొని పరిహారం పొందడానికి సంవత్సరాల తరబడి కోర్టు చుట్టూ తిరుగుతున్న రైతుల బాధలను గుర్తించి వారి కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రయత్నించానన్నారు. తన పదవీకాలంలో హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయస్థానం, అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం, కోదాడ సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాల ప్రారంభోత్సవాలలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జూనియర్ న్యాయవాదులు వృత్తిపరంగా మెలకువలు నేర్చుకొని ఉన్నత న్యాయస్థానాలు విలవరిస్తున్న తీర్పులను నిరంతరం చదివి న్యాయవిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా న్యాయమూర్తుల కొరత అధికంగా ఉందని నోటిఫికేషన్ వేసిన పోస్టులకు సరిపడ అభ్యర్థులు క్వాలిఫై కాకపోవడం మూలంగా న్యాయమూర్తుల భర్తీ చేయడం సాధ్యం కావడం లేదని జూనియర్ న్యాయవాదులు కష్టపడి చదివి న్యాయమూర్తి పోటీ పరీక్షలలో పాల్గొని న్యాయమూర్తులుగా సెలెక్ట్ అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం న్యాయవాదులు న్యాయమూర్తి దంపతులు జిట్టా శ్యామ్ కుమార్ లావణ్య లను గజమాల శాలువాలు బొకేలు పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాస రావు, రవికుమార్, ఎంఎస్ రాఘవరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, ధూళిపాళ శ్రీనివాస రావు, కుక్కడపు బాలకృష్ణ, చల్లా కృష్ణయ్య, జక్కుల నాగేశ్వరరావు, మీసాల అంజయ్య, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, మహిళా న్యాయవాదులు సుంకరి ప్రదీప్తి, కోలా రమాదేవి, మంత్రి ప్రగడ దీపిక, జుట్టుకొండ సంధ్య, పాతపాటి శృతి పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మంత్రి ఉత్తమ్ చేతుల మీదుగా మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహావిష్కరణ

**- పూలే విగ్రహావిష్కరణకు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలి**

**- డిసిసి ఉపాధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** సమాజంలో అంటరానితనం కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళా విద్య కై పోరాడిన మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహావిష్కరణకు అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని డిసిసి ఉపాధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ పార సీతయ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో విగ్రహావిష్కరణ ఏర్పాట్లను విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇంకా అనేక మంది ముఖ్య అతిథుల చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలూరి సత్యనారాయణ, బాల్ రెడ్డి, సైదా నాయక్, గార్లపాటి వీరారెడ్డి, పంది తిరపయ్య, దండా వీరభద్రం, చలిగంటి లక్ష్మణ్, గంధం యాదగిరి, యాకూబ్, మురళి, వెంకటేష్ శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఐకెపి సెంటర్ కొనుగోలు కేంద్రాలు ఎన్నిర్లు ఉన్నా రైతులు ప్రైవేట్ మిల్లులకు ముగ్గు చూపుతున్నారు




**మునుగోడు ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి )** మునుగోడు మండల పరిధి లో రైతులు ఐకెపి సెంటర్ ఎన్ని ఉన్న ప్రైవేట్ రైస్ మిల్లు లాకు మొగ్గుచూపుతున్నారు రైతులు తెచ్చిన వరి ధాన్యంని ఇదే అదునుగా చూసుకొని రైతులు కాడ నుండి తెచ్చిన ధాన్యాన్ని తేమ తాలు పేరుతో ఇష్టం వచ్చిన విధంగా రైతుల నుండి కటింగ్ చేస్తున్నారు రైతులకు కనీసం మద్దతు ధర ఇవ్వకుండా క్వింటాల్కు 1000 1500 కట్ చేస్తూ రైతులు ఆరు నెలలు శ్రమించి కష్టపడి తెచ్చిన పంటను అమ్ముకునే విధంగా లేకపోవడంతో రైస్ మిల్లుల దగ్గరే పడికాపులు కాస్తూ చెట్ల నీడ కూడా లేకపోవడంతో మండే ఎండల్లో టాక్టర్ కింద కూర్చొని ఎదురుచూస్తున్న రైస్ మిల్ల యాజమాన్యం వరి ధాన్యాన్ని రైస్ మిల్లు లోపటికి తీసుకోకుండా గేట్ల ముందు నిలబెట్టి రోడ్డుకు ఇరుపక్కల పెట్టించడంతో మునుగోడు టు నలగొండ కి వెళ్లే వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారు ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్న రైస్ మిల్లర్ల యాజమాన్యం దీన్ని చూసి చూడనట్టుగా వెళుతున్న అధికారులు

## ఓటమి గెలుపుకు నాంది..! ఫెయిల్ అయ్యమని విద్యార్థులు కృంగిపోవద్దు

**- బీసీ నేత లింగంగౌడ్**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):** ఓటమి గెలుపుకు నాందిమరోసారి ప్రయత్నిస్తే విజయం తథ్యం అంతేకానీ పరీక్షలు ఫెయిల్ అయ్యామని మానసికం గా కృంగిపోయి.. చెనిక్కాయ వేషంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని కన్నవారికి కడుపుకోత మిగిల్చే పనులు చేయొద్దని సూచించారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్. ఇంటర్మీడియట్ ఫలితాలు నేడు ( ఏప్రిల్ 22న) విడుదల కానున్న నేపథ్యంలో ఒకవేళ అనుకోకుండా ఇంటర్ లో ఫెయిల్ అయితే విద్యార్థులు మానసికంగా కృంగిపోవద్దనీ,ఫలితాలు అనుకూ లంగా రాకపోతే విద్యార్థులు మనస్థాపానికి, ఆందోళనకు గురి ఆవుతున్నారని అది కరెక్ట్ కాదనా న్రు.పరీక్షలు ఫెయిల్ అవగానే జీవితమే అంతా ముగిసిందని అనే భావనలో ఉం డరాదని అన్నారు.జీవితంలో అనేక అవకాశాలు వస్తాయని దీనితోనే జీవితం ముగిసిపోదని తర్వాత అయినా విజయం సాధించవచ్చని అన్నారు. ఫెయి ఎల్ అయిన విద్యార్థులు తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని లింగంగౌడ్ సూచిం చారు. తల్లి దండ్రులు కూడా ఇతరులతో తమ పిల్లలను పోల్చవద్దన్నారు. దీనివ లన వారి పైన మానసిక ఒత్తిడి పెరుగుతుందని తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

## మండప ప్రాంగణంలో బడ్డీ కోట్లు దారులు ఎవరు ఆందోళన చెందవద్దు

**కోదాడ టౌన్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** కోదాడ మున్సిపాలిటీ ప్రక్కనగల కోదండ రామాలయ కళ్యాణమండపం ప్రాంగణంలో ప్రస్తుతం ఉంటున్న బడ్డీ కొట్టు దుకాణదారులు ఎవరు ఆందోళన చెందవద్దని ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా తెలిపారు. బడ్డీ కొట్టు దుకాణదారులను ఎవరిని కూడా దౌర్జన్యముగా తొలగించే విధానాన్ని సమర్థించబోమన్నారు. ఎన్నో దశాబ్దాల నుండి కోదండ రాముని కళ్యాణ ఉత్సవములు జరుగుతున్న వెయ్యి గజాల విస్తీర్ణం పై గల ప్రాంగణమునందు పురాతన రాతి కట్టడం నిలువెత్తు సాక్ష్యముగా ఉన్న విషయం ప్రజలందరికీ తెలిసిన సత్యమే అన్నారు. దేవాలయానికి చెందినదే కాబట్టి అక్కడ చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారందరూ స్వామి వారి కళ్యాణం సమయంలో స్వచ్ఛందంగా బడ్డీ కోట్లు తొలగించి సహకరిస్తున్నారని భవిష్యత్ తరాలకై ఆలయాన్ని పునర్నిర్మించినట్లుగా కళ్యాణ మండపాన్ని కూడా అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మించి ఇన్నాళ్లు స్థలం ఎటువంటి దురాక్రమనకు గురి కాకుండా కాపాడుతున్న చిరు వ్యాపారులకు సెల్లార్లో శాశ్వత సముదాయాన్ని ఏర్పాటు చేసి ఆపై దేవాలయ అవసరాలకు వాడుకునే విధంగా ఆలయ కమిటీ యోచిస్తున్నదని తెలియజేశారు. ఇట్టి విషయంలో ఎటువంటి వదాంతులకు అపోహలకు ఆస్కారం ఇవ్వవద్దని ఆలయ కమిటీ తరఫున ధర్మకర్త నాగు బండి రంగా తెలియజేశారు.

## పిల్లాయపల్లిలో బిజెపి జెండా ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)** భారతీయ జనతాపార్టీ 45 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా మండలంలోని పిల్లాయపల్లి గ్రామంలో బీజేపీ నాయకులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి పార్టీని గ్రామ గ్రామన మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోముల గణేష్ చింతల రామకృష్ణ మేకల చొక్కా రెడ్డి కొంతం శంకర్ కేసారం కృష్ణా రెడ్డి పల్లెకాడి బస్వయ్య సీనియర్ నాయకులు బంధారపు సత్తయ్య కంకణాల యాదగిరి బంధారపు రమేష్ పుట్ట శివ గౌడ్ శేఖర్ గౌడ్ లక్ష్మణ్ బొంగు వెంకటేష్ పొట్ట లింగ స్వామి కొంతం మహేష్ అబ్బవతి భాను వాసు గౌడ్ కన్నె రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు..



**నాంపల్లి, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** మండల సమైక్య ఆద్వర్యంలో మండలంలోని పెద్దాపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం సుదనబోయిన చంద్రయ్య జ్ఞాపకార్థంగా రైతుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ను ఎస్. మల్లయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇట్టి అవకాశాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు జి. ఇందిర, దొటీ పరమేశ్, నాగరాజు, నరసింహ, యాదయ్య, శ్రీను, గోపాల్, శ్రీశైలం, శంకర్, కృష్ణయ్య, వెంకటమ్మ, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## సింగారంలో 105 సంవత్సరాల వృద్ధుడు భూమయ్య మృతి



**రాజాపేట, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు వంగరి భూమయ్య (105) అనారోగ్యం బారిన పడి సోమవారం సాయంత్రం మృతి చెందాడు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు సంతానం. 100 సంవత్సరాలకు పైగా ఆరోగ్యంతో వంగరి భూమయ్య జీవించడం పట్ల గ్రామంలో పలువురు చర్చించుకున్నారు.

# ఫెర్టిలైజర్స్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**- రాష్ట్ర ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరిశెట్టి మునీందర్**

**తుంగతుర్తి, ఏప్రిల్ 21,(ప్రజా జ్యోతి):** ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ మరియు సీడ్స్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరిశెట్టి మునీందర్ అన్నారు. మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఆ సంఘం డివిజన్ అసోసియేషన్ అధ్యక్షులు పూసపెల్లి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన డివిజన్ డీలర్ల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గతంలో డీలర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశామని, డీలర్లంతా ఏకతాటిపై ఉండి సమస్యల సాధన కోసం ముందుండాలని, సంఘం బలోపేతం కోసం కృషి చేయాలని, డీలర్లకు సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జూరి రవీందర్, రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు మొరిశెట్టి




యోగి, డివిజన్ గౌరవ అధ్యక్షులు గుండా ఈశ్వరయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, డివిజన్ అసోసియేషన్ బాధ్యులు, మండల అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు డీలర్లు పాల్గొన్నారు.

# ఆటోలో పోగోట్టుకున్న ఆభరణాల బ్యాగు మిస్ ..తిరిగి బాధితుడికి అప్పగింత

**-నిడమనూరు ఎస్ఐ సురేష్ ఆదేశాలతో కానిస్టేబుల్ కిరణ్ కృషి తో తిరిగి బాధితుడికి అప్పగింత**

**నిడమనూరు,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** ఓ వ్యక్తి ఆభరణాల బ్యాగును ఆటోలో పోగోట్టుకున్న సంఘటన నిడమనూరు మండలంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది.నిడమనూరు ఎస్ఐ ఉప్పులసురేష్ తెలిపిన వివరాల ప్రకారం నిడమానూరు గ్రామానికి చెందిన అన్నెబోయిన శివకుమార్ హైదరాబాదులో మెడికల్ రిప్రజెంటేటివ్ గా పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం సుమారు 07.30 సమయంలో శివకుమార్ స్వగ్రామం నుంచి తిరిగి హైదరాబాద్ కు వెళ్లే సమయంలో 25 తులాల వెండి,ఇతర ఆభరణాలు ఉన్న బ్యాగుతో ఆటోలో ఆలీనగర్ (చెక్ పోస్ట్) ప్రాంతంలో ఆటోలో బ్యాగును పోగోట్టుకున్నాడు.వెంటనే బాధితుడు నిడమనూరు ఎస్ఐ సురేష్ సంప్రదించగా నిడమనూరు ఎస్ఐ ఉప్పులసురేష్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ కిరణ్ సీసీ కెమెరాల ద్వారా ఆటోని గుర్తించి, ట్రేస్ చేసి తిరిగి ఆభరణాలు పోగుట్టుకున్న అన్నెబోయిన శివకుమార్ కు తిరిగి అతని బ్యాగులో ఉన్న 25 తులాల వెండి,ఇతర ఆభరణాలు కలిగిన




బ్యాగును బాధితుడికి నిడమనూరు ఎస్ఐ సురేష్ చేతుల మీదుగా తిరిగి అప్పగించారు.ఈ విషయం పై పలువురు ఎస్ఐ సురేష్ ని అభినందించారు.

# ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ జ్ఞాపకార్థంగా స్టేజి నిర్మాణం

**- చందాలతో ముందుకు వస్తున్న పూర్వ విద్యార్థులు**



**గుండాల, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి)** తమ ఆరాధ్య గురువు అకాల మరణం , ఎంతోమంది విద్యార్థులను మనస్సు కలిసివేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా,గుండాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. సురేష్ కుమార్ పేరు అందరికి సుపరిచితమే. మండల వ్యాప్తంగా 9 ఉన్నత పాఠశాలలో ఉండగా, మోడల్ స్కూల్ ను మండలంలో ఉత్తమ పాఠశాలగా, సీఎం శ్రీ పాఠశాలగా జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చారాయన. సౌమ్యుడు, సహాయకారి, విద్యార్థులకు,గురువుగా, తండ్రి గా, ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడుగాఉండేవారని , ఒకే మాటతో ఆరు వందల మంది విద్యార్థులు నిశ్శబ్దం అయిపోయేవారని,మండల ప్రజలు ఆయనను నమ్మి తల్లి తండ్రులు వారి పిల్లలను పాఠశాలకు పంపేవారు. సుమారుగా పది సంవత్సరాలు గా ఇక్కడే ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తించి ఎనలేని గౌరవం సంపాదించుకున్నారు. ఎలాంటి సమస్య వచ్చినా చాక చక్యంగా పరిష్కరిస్తారని ,విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు.ఆయన అకాలమరణం చెందడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శోక సంద్రంలో మునిగిపోయారు. ఆయన లేడన్ననిజం జీర్ణించుకోలేకపోయారు. ఆయన సుమారుగా గత పది సంవత్సరాలుగా ఆరు వేల పైచిలుకు విద్యార్థుల గుండెల్లో చెరగని ముద్ర వేశాడు. అంతటి మహోన్నత వ్యక్తి జ్ఞాపకార్థం ఏదో ఒకటి ఉండాలని ఆయన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలలో ఒక స్టేజి నిర్మాణం చేపట్టాలని నిశ్చయించుకున్నారు. తమవంతుగా చందాలు వేసుకొని స్టేజి నిర్మాణం చేపడుతున్నారు. ఈ మహత్తర కార్య క్రమానికి,విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని ఆ పాఠశాలలో చదివిన సీనియర్ పూర్వ విద్యార్థులు కోరుతున్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**

**తుంగతుర్తి, ఏప్రిల్ 21,(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ రైతు వేదిక ప్రాంగణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరై మాట్లాడారు.చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహారం లోపం తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణ కోసం ప్రతి ఒక్కరూ పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల గర్భిణులు రక్తహీనత బారిన పడుతున్నారని పేర్కొన్నారు. తద్వారా ప్రసవ సమయంలో సమస్యలు రావడం, పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా లేకపోవడం, సరైన ఎదుగుదల లేకపోవడం వంటి రుగ్మతలకు దారి తీస్తుందన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల నుంచి అందించే పాలు, గుడ్లు, పోషకాలతో కూడిన భోజనాన్ని తీసుకోవాలన్నారు. సరైన పోషక నిల్వలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం వల్ల కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు ఇతరత్ర అనారోగ్యాలకు గురవుతున్నారని చెప్పారు. పోషకాహార చిన్నపిల్లలు అనేక రుగ్మతులకు గురవడమే కాకుండ,చాలా మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని, దీనిని అధిగమించడానికి మన చుట్టూ ఉండే ఆకుకూరలు, మునగ, ఉసిరి, జొన్నలు, సజ్జలు ఇతర చిరుధాన్యాలు తినాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేష్ కుమార్, సిడిపిఓ శ్రీజ, పల్లె దావకాన వైద్యాధికారిని డాక్టర్ మౌనిక, సూపర్వైజర్లు కైరునిసా, మంగమ్మ, పోషక బయాన్ కోఆర్డినేటర్ శివ,అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

### - జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో బిజెపి పూర్తి స్థాయి కమిటీని పట్టణ అధ్యక్షులు డబ్బీకర్ సహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమనికి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పట్టణ ఉపాధ్యక్షుడిగా ఇట్టమోని అంజయ్య యాదవ్ చేరాల లింగయ్య చీటుకుల అంబదాసు ఒంటెద్దు సత్యం ప్రధాన కార్యదర్శులు ఏలే శ్రీనివాస్ గోళనుకొండ ప్రభాకర్ కోశాధికారి సీత లక్ష్మణ్ భారత్ బాలరాజు మురపురం రవి కార్యదర్శులు వనం దశరథ నక్క సత్యనారాయణ వీడెం సాయికుమార్ కటకం జ్ఞానేశ్వర్ సీత మణికంఠ చిట్టిమల్ల పాండు తండ సతీష్ చౌదరిమెట్ల బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణ జిల్లా చేనేత సెల్ నాయకులు



గంజి బసవలింగం జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి చెరుకు వెంకటేష్ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు తండ రమేష్ గౌడ్ వంగూరి రాజు రచ్చ సత్యనారాయణ బండిరాల సుశీల బడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో జైలు శిక్షతోపాటు పలువురికి జరిమనా

### - సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):**గత కొన్ని రోజులుగా ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని వివిధ ప్రాంతాలలో వాహనాల తనిఖీలు నిర్వహించగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని కోర్టు నందు హాజరు పరచగా నలుగురికి జైలు శిక్ష మరియు రూ.2000జరిమానా,తొమ్మిది మందికి రూ.9000 జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ తీర్పు చెప్పినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రాల్లో పలు చౌరస్తాల్లో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.13 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు .అనంతరం కోర్టులో హాజరు హాజరుపరచగా నలుగురిలో ముగ్గురికి రెండు రోజులు జైలు శిక్ష, ఒక్కరికి ఒక్కరోజు జైలు శిక్ష రూ.8,000 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ఎస్సై తెలిపారు.మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు.

# స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేయాలి

### - పాత విధానమే ముద్దు కొత్త విధానం వద్దు
### - సూర్యాపేట దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షులు తన్వీర్ హుస్సేన్

**సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):**ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానాన్ని తొలగించి పాత పద్ధతి ద్వారానే రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూర్యాపేట దస్తావేజు సంఘం అధ్యక్షులు తన్వీర్ హుస్సేన్ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు.గత ప్రభుత్వంలో స్లాట్ బుక్ విధానాన్ని రద్దు చేసిందని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ విధానాన్ని అమలు చేయడం వలన కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.స్లాట్ విధానంతో రానున్న రోజుల్లో డాక్యుమెంట్ రైటర్స్ జీవన ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.దీంతో వినియోగదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మా బాధలు పట్టించుకోవాలని తెలిపారు.స్లాట్ బుకింగ్ విధానానికి వ్యతిరేకంగా దస్తావేజులేఖర్లు పెన్ డౌన్ బంద్ పాటించడం జరుగుతుందన్నారు.అనంతరం సబ్ రిజిస్ట్రార్ గుడుగుంట్ల అంబేద్కర్



కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఆకునూరి మురళీ మనోహర్ రావు, కందిమల్ల మధుసూదన్, గౌరవ సలహాదారులు ఎండి గౌస్ ఖాన్, రవీందర్ రావు, గట్టు మహేందర్, వీర్లపాటి వెంకన్న, మారోజు విక్రమ్ కుమార్, చెరుకు శ్రీనివాస్, కొల్లూరు సోమయ్య, వినయ్ కుమార్, నజీర్, పసుపులేటి సతీష్, రజినీకాంత్, సాయి,విక్రమ్, నజీర్ బాషా,ఉపేంద్రాచారి, జానయ్య, ప్రతాప్, ఉపేందర్,వెంకన్న, చైతన్య,సందీప్, నరేష్,హరీష్,మహేష్,ఉమారాణి,మదీన,వర్రే శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):**నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ కౌన్సిలర్ బైరబోయిన



శ్రీనివాస్ అన్నారు.సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి లోని 17వ వార్డు చింతల చెరువులో నార్కెట్ పల్లి కామినేని హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఇందులో 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.20 మందికి ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్విని,డాక్టర్ జయంత్ చౌహాన్,సునీత,పి ఆర్ ఓ శ్రావణి,సువర్ణ,సరిత,వేల్పుల ప్రభాకర్,వేల్పుల ప్రవీణ్,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెండో మహాసభల కరపత్రం ఆవిష్కరణ



**వలిగొండ ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి)** మండలం కేంద్రంలో అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ జిల్లా రెండో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్ష, కార్యదర్శులు మారోజు నరసింహచారి సుద్దాల సాయికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ ఏప్రిల్ 29న యాదగిరిగుట్టలో లక్కీ ఫంక్షన్ హాల్ లో జరుగు జిల్లా రెండోవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశాన్ని క్యాన్సర్లా పట్టి పీడిస్తున్న అవినీతి,లంచగొండి తనాన్ని రూపుమాపడానికి అవినీతి అంతం – ఏఐవైఎఫ్ పంతంగా శపథం చేసి నిర్విరామ పోరాటాలను కొనసాగిస్తున్నది,విద్య, వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం పదివేల కిలోమీటర్లు సైకిళ్లపై రాష్ట్రం నలువైపుల జాతా నిర్వహించింది అని తెలిపారు. ప్రాణాంతక గుట్కా పాన్ పరాగ్ ల, నిషేధం కోరుతూ గుట్కా తినకు – గుటుక్కు మనకు అని ప్రచారోద్యమంతో పోరు సల్పింది , గుండాయిజం రౌడీయిజం నశించాలని , నైతిక విలువలు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఫ్యాక్షనిస్టులకు సీట్లు ఇవ్వొద్దు – ఓట్లు వెయ్యొద్దు.అనే సామాజిక బాధ్యతను యువతకు గుర్తు చేస్తూ ప్రచారం ఆందోళనలు నిర్వహిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడిగే సుదర్శన్, పవన్ కుమార్,నరేష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉడతలపల్లి గ్రామం లో ముందస్తు బడిబాట కార్యక్రమం




**చండూరు ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** సోమవారం ఉడతలపల్లి గ్రామంలో ప్రవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో వైపు మళ్ళించడానికి పాఠశాల యొక్క ఎన్రోల్మెంట్ పెంచడానికి ప్రభుత్వ పాఠశాలలో అమలు జరుగుతున్న వివిధ వసతులను తల్లిదండ్రులకు తెలియజేసి ప్రభుత్వ బడు ల్లోనే మీ పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని తెలియజేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాధికారి, ఇతర పాఠశాల సిబ్బంది, అదేవిధంగా గ్రామ పెద్దలందరూ కలిసి తమ యొక్క పాఠశాలలో విద్యార్థులను చేరవలసిందిగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. మండల విద్యాధికారి ఊటుకూరు సుధాకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు ఎమ్. సంగీత, ఉపాధ్యాయులు గురిజ రాజేష్, మారగోని పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్, కావలి సురేష్, యాదయ్య, అంగన్ వాడి టీచర్స్, ఆశ వర్కర్స్, గ్రామస్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేడు మిర్యాలగూడలో మంత్రి ఉత్తమ్ పర్యటన



**మిర్యాలగూడ ఏప్రిల్ 21, ( ప్రజా జ్యోతి): –** మిర్యాలగూడ పట్టణంలోని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ నెల 22న నిర్వహించ నున్న నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ సమీక్ష సమావేశానికి ఆఘమేఘాల మీద కళాభారతి మినీ ఆడిటోరియంను సిద్ధం చేసిన అనంతరం వేదిక మారింది. మంత్రి ఉత్తమ్ తుఫాన్ లా హెలికాప్టర్ లో తొలుత సూర్యాపేట జిల్లా కోదాడ., హుజూర్నగర్ నియోజకవర్గాల్లో పూర్తి అయిన తర్వాత మిర్యాలగూడకు మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు మిర్యాలగూడ వైదేహి వెంచర్ సమీపంలోని హెలిప్యాడ్ లో దిగి అక్కడ నుండి టీఎన్ఆర్ గార్డెన్స్ సమావేశానికి హాజరవుతారని అధికారులు పేర్కొన్నారు. అయితే సమావేశం మున్సిపల్ కార్యాలయంలోనీ మీటింగ్ హాలులో నిర్ణయించి, విద్యుత్ సరఫరాలో ఇబ్బంది కలుగుతున్నదని కళాభారతి ఆడిటోరియంకు మార్చారు. అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆడిటోరియంలో విద్యుత్, ఎసి, మైక్ సిస్టమ్ అంతా సిద్ధం చేశారు. ఆడిటోరియం లోపల బయట శుభ్రపరచారు. తీరా సమావేశం వేదికను టీఎన్ఆర్ గార్డెన్స్ కు మార్చారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని శివాలయంలో పూజలు

- గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి
- సూర్యాపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు గౌడ్



**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** ఈనెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ సభ విజయవంతం కావాలని పిల్లల మర్రి శివాలయంలో బిఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సన్నాక సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్ మాట్లాడారు.సమైక్యపాలనలో వివక్ష గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్ర సాధనతో తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని కృషి చేశారని గుర్తు చేశారు.రాష్ట్ర సాధనలో ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని,ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శాంతియుత వాతావరణం లో పోరాటాలు కొనసాగించారని వివరించారు.మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంన్నర కాలంలోనే రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని విమర్శించారు.రాష్ట్రంలో ఏ ఎన్నికల జరిగినా గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.కెసిఆర్ సభ చూసేందుకు గులాబీ శ్రేణులు ఉత్సాహంతో ఉన్నారని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బంగారి శ్రీనివాస్, రాపర్తి సైదులు, బత్తుల రమేష్, రాపర్తి మహేష్, పూర్ణయ్య, శంకరాచారి, జె. సత్యనారాయణ, రాజు, వెంకన్న, లింగయ్య, వీరయ్య, నాగరాజు, సత్తయ్య, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

-సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



**హుజూర్ నగర్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి ప్రాంతంలో డివిజన్ సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి వార్డులో సమావేశాలు నిర్వహించి కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని అన్నారు. మే డే ఉత్సవాల నిర్వాణకు ప్రతి ప్రాంతంలో నాయకులు కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, కెవిఎన్ మూర్తి, జడ వెంకన్న, కృష్ణ, సైదులు, మస్తాన్, మల్లయ్య, ప్రసాద్, సత్యవతి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తుల ఫిర్యాదు



**చింతలపాలెం, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండలం గుడిమల్కాపురం గ్రామ పంచాయతీలో రసీదు వసూళ్లలో గందరగోళం చోటు చేసుకున్నట్టు గ్రామస్థులు ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణి గ్రీవెన్స్ డే లో భాగంగా సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు లో భాగంగా గ్రామానికి చెందిన పిడతల ముత్తయ్య, చిలకల గోపయ్య నుంచి ఒకే రసీదు నంబరు తో పంచాయతీ కార్యదర్శి వేర్వేరు వసూళ్లు చేసినట్టు పేర్కొన్నా రు. ఏప్రిల్ 10 న ముత్తయ్య కు చెందిన నాలుగు గేదెలు పంచాయతీ బందెలో పడడంతో, ఆయన వద్ద నుంచి రూ.1200 వసూలు చేసి రసీదు జారీ చేసి, అదే రోజున గోపయ్య గేదెల విషయంలోనూ అదే రసీదు నంబరు తో మరో రూ.1200 అక్రమంగా వసూలు చేయడంతో కార్యదర్శిని ప్రశ్నించగా, సరేనా సమాధానాలు ఇవ్వలేకపోయినట్టు వారు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా యంత్రాంగ దృష్టికి తీసుకెళ్లేందుకు సోమవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారికంగా ఫిర్యాదు చేశారు. పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలన్నీ పరిష్కారం

- -భూభారతి చట్టం పేదల చుట్టం
- వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్
- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య










**బొమ్మలరామారం ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)** భూభారతి చట్టంతో రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పై రైతులతో జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి భూభారతి చట్టం పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారం కోసమే ప్రభుత్వం తీసుకువచ్చిందని రాష్ట్రంలో ఉన్న భూమి సమస్యలన్నీ తీరుతాయని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా రాష్ట్రంలో అనేక మంది రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి రైతు ఆనందంగా జీవించాలని భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టం రైతులకు చుట్టంలాంటిదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కల్పించిన ఒక వరమని ఒక వ్యక్తి వివరాలను తెలుపుటకు ఆధార్ ఎలాగ ఉంటుందో అలాగే ప్రతి భూమి వివరాలను తెలుపుటకు భూమికి భూధార్ ఉంటుందని తెలిపారు. భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ భూదాన్, అసైన్డ్, దేవాదాయ భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సిసిఎల్ఏ కి అధికారాలు ఉంటాయని ఆయన చెప్పారు. భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చామని ఎవరి భూమి అయినా వేరే వాళ్లకు తప్పుగా నమోదైతే ఎమ్మార్వో, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ కు అపిల్ చేసుకొని పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం మండల స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించామని ఈ అవగాహన సదస్సు ప్రతి గ్రామంలో గ్రామ సభ ద్వారా ప్రజలందరికీ కల్పిస్తామని ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారిని నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలో అందుతాయని రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలను అందిస్తామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రాజా త్రివిక్రమం, ఆర్ఐ వెంకట్ రెడ్డి,నరేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, పీసీసీ కోఆర్డినేటర్ సంధ్యారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పావని, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, సింగిల్ విండో చైర్మన్ గూదే బాల్ నరసింహ, వైస్ చైర్మన్ కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు దేశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు నందరాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్, మాజీ ఎంపిటిసి దీరావత్ శ్రీహరి నాయక్, మండల రామస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత రవీందర్ నాయక్,బీర్ల యువసేన అధ్యక్షులు జూపల్లి శ్రీకాంత్,భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రామిరెడ్డి, ఆదివాసి గిరిజన సెక్రెటరీ రాజు నాయక్ అధికారులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# కొండెక్కి కూసున్న బంగారం ధరలు

- లక్ష కు చేరిన బంగారం ధర
- తగ్గేదే లే...అంటున్న బంగారం ధర..
- నా మాట నేనే వినను...ఎవరి మాట వినడు

సీతయ్య లా.. బంగారం ధరలు



**నాంపల్లి, ఏప్రిల్, 21 (ప్రజా జ్యోతి):** రోజురోజుకు పెరుగుతున్న బంగారం ధరలు.. సోమవారం ఒక్కసారిగా అమాంతం రూ. లక్షకు పెరిగింది. బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 గ్రాముల బంగారం ధర లక్షకు పెరిగింది. దీంతో ఆల్ టైం రికార్డ్ గా బంగారం ధర కొండెక్కి కూసింది. గత రెండు సంవత్సరాల కిందట రూ. 52,000 ఉన్న బంగారం ధర అప్పటినుండి పెరుగుతూనే ఉంది. కొంచెం తగ్గితే బంగారం కొనేద్దామని కొంతమంది అనుకుంటున్నారు.అంతలోనే పెరగటం తప్ప తగ్గడం లేదు.ముఖ్యంగా వివాహ సమయంలో అమ్మాయికి ఎంత బంగారం పెడుతున్నారని అందరు అడుగుతుంటారు. కానీ 2025 ఇప్పుడున్న పరిస్థితుల్లో బంగారం కొనడం అంటే మూలకున్న ఆస్తులు అన్ని అమ్మకానికి పెట్టాల్సి వస్తుందనీ అంటున్నారు. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను ..అన్నట్లు బంగారం ధరలు రోజురోజుకు కొండెక్కి ఉన్నట్టుంది. బంగారం ధర తగ్గితే కొనేద్దాం అని ఇంకా కొంతమంది ఎదురు చూస్తున్నారు. కానీ స్వల్పంగా పెరుగుతూనే పోతుంది. మరోపక్క వెండి ధరలు పెరుగుతున్నాయి. బంగారం, వెండి నువ్వా నేనా చూసుకుందామన్నట్టు పెరుగుతున్నాయి. కొంతకాలంగా బంగారం, వెండి ధరలు భారీ పెరుగుతున్నందున అంతర్జాతీయ అనుచిత పరిస్థితి కారణం అంటున్నారు. పలువురు ముఖ్యంగా భారతీయులకు బంగారం ఎంతో ఇష్టం మహిళలు పండుగలకు, శుభకార్యాలకు ఇతర వేడుకల్లో బంగారాభరణాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. కొంతమంది బంగారంపై పెట్టుబడి పెట్టి సంపాదించుకుంటున్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కీలక నిర్ణయాలే..కారణం అంటున్నారు.. కానీ ట్రంప్ గెలవడంతో బంగారం ధరలు చాలా తగ్గుతాయని చాలామంది ఊహించుకున్నారు. వాళ్ళ ఆశల మీద నీళ్లు చల్లినట్లు అయింది. పేద, మధ్యతరగతి వర్గాల వారు బంగారం కొనాలి అంటే కొనలేని పరిస్థితి ఏర్పడింది... బంగారం ధర తగ్గుదల కోసం ఎంతోమంది ఆశగా ఎదురు చూస్తున్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 93 దరఖాస్తులు

**- ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి):**సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తుల స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం కొరకు అధికారులు ప్రత్యేక దృష్టి కేటాయించాలని తెలిపారు.వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈరోజు జరిగిన ప్రజావాణిలో మొత్తం 93 దరఖాస్తులు అందజేశారని వీటిలో ఎక్కువగా భూ సమస్యలపై తాసిల్దారులకు వచ్చిన దరఖాస్తులు 38 ఉన్నాయని తెలిపారు.రాష్ట్రస్థాయిలో జరిగే ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వాటి వివరాలను శాఖల వారీగా అదనపు కలెక్టర్ చదివి వినిపించారు,వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకొని పరిష్కరించాలని పేర్కొన్నారు.అనంతరం (బ్రౌస్) భారతి రంగా ఆర్గనైజేషన్ ఫర్ వెల్ఫేర్ సొసైటీ వారు జిల్లాలోని 700 మంది టీబి పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ 3000 ప్యాకెట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు చేతుల మీదుగా టీబి వ్యాధిగ్రస్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ వివి అప్పారావు బి ఎఫ్ సతీష్ కుమార్ డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం డిడబ్ల్యూ నరసింహారావు సి పి ఓ ఎల్ కిషన్ డి జి డి వో శంకర్ ఎస్సీ అభివృద్ధి అధికారి లత డి సి ఓ పద్మజ వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి డిఎం మార్కెటింగ్ శర్మ కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే భూభారతి లక్ష్యం..

-రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నాం..

- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**దేవరకొండ, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి )**భూ సమస్యల సత్వర పరిష్కారానికి 'భూభారతి' పరిష్కారం చూపుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన 'తెలంగాణ భూభారతి చట్టం2025'లి పై లిరైతుల అవగాహన సదస్సులో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పది సంవత్సరాల భూ దాహంతో, ధన దాహంతో ఈ రాష్ట్రాన్ని పురిటిలోనే దోచుకునే అరాచక పాలన అనంతరం రాష్ట్ర ప్రజల దీవెనలతో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది అన్నారు. సాగు యోగ్యమైన భూములను రైతులకు డి ఫారెస్ట్ పట్టాల రూపంలో అందించారు అని అన్నారు.అదే విధంగా అనేక గ్రామాలలో పేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను కూడా ఆన్లైన్ నమోదు చేయకపోవడంతో ఆ రైతులు తమ హక్కులను కోల్పోయారు అని గుర్తు చేశారు.ఆ తర్వాత వాటికి తిరిగి ఆన్ లైన్ లో చేర్చడానికి ప్రయత్నించగా,ధరణి తప్పులను సరిచేసి నిజమైన రైతులకు న్యాయం చేసే అవకాశం ధరణిలో లేని కారణంగా గత కొన్ని సంవత్సరాల నుండి ఈ ప్రాంత రైతులు తిరగని కార్యాలయం లేదు..మొక్కని నాయకుడు గాని అధికారి గాని లేదు...కానీ వాళ్ళ భూ సమస్యకు పరిష్కారం దొరకలేదు అని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భూభారతి చట్టం 100 ఏళ్ల వరకు భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా, వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా నరకం అనుభవించారని, కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని,అధికారులు కూడా నిస్సహాలుగా ఉండి పోయారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపొందించామని, గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని మంత్రి గారు పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో రూ.8 లక్షల కోట్లు అప్పులు చేశారని, వారు చేసిన భాకీలకు అసలు, వడ్డీలు కడుతూనే.. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రైతులు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసా ఇస్తున్నామని, సన్నాలకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రూ.500 సిలిండర్ రాయితీ, 200యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం, పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ, ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు చెల్లింపు ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను కల్పించాలనే ఉద్దేశంతో బీసీ కుల గుణన చేపట్టి, 42% రిజర్వేషన్లను కల్పిస్తూ చట్ట సభల్లో అమోదించుకున్నామని, అలాగే ఎస్సీ వర్గీకరణ చేసి తెలంగాణ భారతదేశంలో రోల్ మోడల్ గా లిచిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలను నెరవేర్చడం జరిగింది అని చెప్పారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా పేదబిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పం తీసుకోవడం జరిగింది అని అన్నారు.రైతుకు, రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసాగా ఎకరాకు, ఏడాదికి రూ.12 వేల ఆర్థిక భరోసా ఇవ్వడం జరిగింది అని అన్నారు.పేదవాడి ఆకలి తీర్చడమే కాదు%ొా%ఆరోగ్యం, ఆత్మగౌరవం కాపాడాలని సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది అని అన్నారు.పేదల ఆత్మగౌరవ ప్రతీకగా "ఇందిరమ్మ ఇళ్ల" పథకాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు,%ూా% శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్ గారు,నెల్లికంటి సత్యం గారు, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్,%=ఋా% రమణా రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, %ూాజం% చైర్మన్లు కొండ్ర శ్రీశైలం యాదవ్,డాక్టర్ వేణుధర్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు,మండల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్,ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి అనూహ్య స్పందన

**- గుండ్లపల్లి గ్రామంలో సభ్యత్వ కార్డుల పంపిణీ**

**- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్**



**మఠంపల్లి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి అనూహ్య స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు.సోమవారం రాత్రి మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో తెలుగుదేశం ఇన్సూరెన్స్ సభ్యత్వ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు ప్రస్తుతం తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ,కెసిఆర్ ప్రజావిశ్వాసం కోల్పోయారని,పాలక పక్షం ప్రజల మద్దతు పొందలేక పొందలేక పోతుందన్నారు.తెలుగుదేశం పార్టీ ద్వారానే తెలంగాణలో ప్రజలకు సామాజిక న్యాయం లభించిందని ,ఎన్టీఆర్ చంద్రబాబులా హయాంలోనే ఈ ప్రాంతం విద్య ,ఉద్యోగ, వైద్య , సామాజిక, రాజకీయ రంగాలలో పెను మార్పులు వచ్చాయని అన్నారు.ప్రజలు మళ్ళీ తెలుగుదేశం పార్టీ అవసరాన్ని గుర్తిస్తున్నారని ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభించడమే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామస్థాయి నుంచి సంస్థాగత నిర్మాణం చేపట్టి ప్రధాన పార్టీలకు దీటుగా పార్టీని పునర్ నిర్మాణం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు బానోతు నాగేశ్వరరావు నాయక్,హుజూర్నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్,టిడిపి నల్లగొండ పార్లమెంట్ నాయకులు పోలగాని సురేష్ గౌడ్,గుండెబోయిన వెంకన్న యాదవ్,గుండ్లపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు దవనం శ్రీను,దవనం గోపి,దవనం పద్మ ,దవనం పెద్ద సైదయ్య,బండి అనంతరెడ్డి,బండి శ్రీను,పద్మశెట్టి రామారావు, పద్మశెట్టి బ్రహ్మం,కనుకుంట్ల భీమయ్య, దవనం కొండలు,చుక్కబట్ల సత్య నారాయణ,కంటూ నాగరాజు,దగ్గుపాటి అశోక్, చిక్కుబట్ల అనిల్ పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సు..తేజస్ నంద లాల్ పవార్



**అనంతగిరి ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి)** భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. సోమవారం శాంతినగర్ గ్రామం ఎస్ డబ్ల్యూసీ గోడౌన్ ఏర్పాటు చేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఆర్డీవో సూర్యనారాయణ కలెక్టర్ సమక్షంలో భూభారతి చట్టం విధివిధానాల పై ప్రొజెక్టర్ ద్వారా రైతులకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో భూ భారతి ఉండాలని ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి ధరణి తొలగించి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు.దీని వలన ప్రతి ఒక్కరి భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుందని అన్నారు. ధరణిలో సమస్యలను, దాని వల్ల నష్టపోయిన వారికి మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో కృషి చేసి ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రైతులు ఈ భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనుభవం కలిగిన రిటైర్ ఉద్యోగులు, నిపుణులు ఎంతో మందితో చర్చించి విధి విధానాలను రూపొందించారనిన్నారు.ధరణిలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారలు, హక్కులు లేకుండా, ప్రతి సమస్యకు కోర్టుకు వెళ్లవలసి ఉండేదని, ప్రతి ఒక్కరు కోర్టుకు వెళ్లలేనందున అధిక సంఖ్యలో సమస్యలు మిగిలిపోయాయని అన్నారు. కోర్టులకు వెళ్లకుండా రెవెన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించే విధంగా భూ భారతి చట్టంలో తహశీల్దారు స్థాయి నుండి సీసీఎల్ఎ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే వెసలుబాటు కల్పించిందన్నారు. ధరణిలో భూ కొనుగోలు, అమ్మకాలే కాకుండా భూరికార్డులలో పేర్ల మార్పులకు రైతులు చాలా ఎదుర్కొన్నారని అన్నారు. ధరణిలో నష్టపోయిన వారికి ఇప్పటికి కొంత మందికి న్యాయం జరగలేదని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా భూభారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు.ఈ భూధార్ విజయవంతమైతే భవిష్యత్తు తరాలకు ఎలాంటి భూ ఆక్రమణ సమస్యలు ఉండబోవన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హిమబిందు, మండల ఇన్చార్జి శ్రీనివాస్, నాయకులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి, బద్దం, కృష్ణారెడ్డి, బాబు నాయక్, దేగ కొండయ్య, కొనతం ఉమా,స్వరూప రెడ్డి,ఆయా గ్రామాల రైతులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.